క్లుప్తంగా

రేపు ఉంగుటూరులో 'జగనన్నకు చెబుదాం'

జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు రాక

ఉంగుటూరు: మండల కేంద్రమైన ఉంగుటూరు స్త్రీశక్తి భవనంలో ఈ నెల 13న జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ డి.వనజాక్షి తెలిపారు. స్థానిక విలేకరులతో తహసీల్దార్ సోమవారం మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు. మండల స్థాయిలోనే ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు అందరు హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజలందరు తమ సమస్యలను జగనన్నకు చెబుదాం దృషికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

యనమలకుదురు ఆలయంలో ప్రత్యేక పూజలు



పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామివారి దేవస్థానంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు రుద్రాభిషేకం, 8 గంటలకు ఏకాదశ రుద్రాభిషేకం, 10 గంటలకు స్వామివారికి విశేష అలంకరణ చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు జీఆర్‌వీ గర్ స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. రాత్రి స్వామివారికి ప్రత్యేక హారతులు ఇచ్చి భజనలు చేశారు. కాగా 12 వ తేదీన త్రయోదశి సందర్భంగా శ్రీ మహానందీశ్వరుడికి అభిషేకం చేస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.గంగాధరరవు తెలిపారు.

ఘనంగా శ్రీరణఅంకమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

దావాజిగూడెం(గన్నవరం): మండలంలోని దావాజిగూడెం నాయీబ్రాహ్మణ వీధిలో ఉన్న శ్రీరణఅంకమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పునఃప్రతిష్ఠించి 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుక జరిపారు. తొలుత శ్రీరణఅంకమ్మతల్లికి ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. పలువురు గ్రామ ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఓ ఆర్థిక ఉగ్రవాది

ముస్లిం రైట్స్ అండ్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ నూరుద్దీన్

విజయవాడరూరల్: చంద్రబాబునాయుడు ఒక ఆర్థిక ఉగ్రవాది అని, ఆయన 40 ఏళ్ల రాజకీయ జీవితమంతా అవినీతిమయమని ముస్లిం రైట్స్ అండ్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ నూరుద్దీన్ ఆరోపించారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులోని ఆ సంస్థ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాము కేసుతో సంబంధం ఉన్న లోకేష్‌ను కూడా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. 35 వేల ఎకరాల అమరావతి భూదందాపై కూడా చంద్రబాబు, అప్పటి మంత్రులను విచారణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

కనిపించని బంద్ ప్రభావం..

- యథాతథంగా జనజీవనం
- హెరిటేజ్ కౌంటర్‌లో పాలు అమ్మకాలు
- బెదిరింపులకు దిగిన తమ్ముళ్లు

పెనమలూరు: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కటకటాల పాలైన సందర్భంగా రాష్ట్రంలో టీడీపీ ఇచ్చిన బంద్ పెనమలూరు మండలంలో అట్టర్‌ఫ్లాప్ అయింది. టీడీపీ ఇచ్చిన బంద్‌ను ఎవ్వరూ పట్టించుకోలేదు. వ్యాపార, వాణిజ్య సంస్థలు పని చేశాయి. పాఠశాలలు, కాలేజీలు తెరిచారు. పెనమలూరు సెంటర్‌లో ఉన్న చంద్రబాబుకు చెందిన హెరిటేజ్ పాల షాపులో విక్రయాలు జరిగాయి. పోరంకిలో రామోజీరావు పచ్చళ్ల కంపెనీ కూడా పని చేసింది. తెలుగు తమ్ముళ్లు బైక్‌లపై పలు దుకాణాల వద్దకు వచ్చి మూసివేయాలని బెదిరింపులకు దిగారు. అయినా దుకాణం యజమానులు స్పందించలేదు. ఆర్టీసీ బస్సులు, బ్యాంకులు పని చేశాయి. బంద్ పెనమలూరు మండలంలో ఎక్కడా కనిపించలేదు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉయ్యూరులో బంద్ శూన్యం

ఉయ్యూరు: చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఉయ్యూరులో టీడీపీ బంద్‌కు స్పందన కొరవడింది. యథావిధిగానే ప్రజా రాకపోకలు, వ్యాపార కార్యకలాపాలు సాగాయి. ఆ పార్టీ శ్రేణులుగానీ మద్దతుగా సానుభూతిపరులుగానీ రోడ్లపైకి వచ్చి బంద్ పాటించలేదు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు కొందరు నల్లబ్యాడ్జీలు ధరించి కొద్దిసేపు నిరసన తెలిపి వెళ్లిపోయారు.

బంద్‌కు స్పందన నిల్

కంకిపాడు: టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో ఆ పార్టీ ఇచ్చిన బంద్‌పిలుపునకు స్పందన లభించలేదు. ప్రజల రాకపోకలు యథావిధిగా సాగాయి. దుకాణాలు తెరిచే ఉంచారు. ప్రభుత్వ కార్యాలయాలు సాధారణంగానే కొనసాగాయి. కొన్ని పాఠశాలలకు మాత్రం టీడీపీ కార్యకర్తలు వెళ్లి



ఉయ్యూరు కాటూరు రోడ్డులో తెరచి ఉన్న దుకాణాలు

సెలవు ఇవ్వాలని కోరటంతో సెలవు ప్రకటించారు. అంతకు మించి బంద్ ప్రభావం కనిపించలేదు. టీడీపీ, జనసేన కార్యకర్తలు గన్నవరం రోడ్డు కూడలికి ర్యాలీగా వచ్చే సరికి స్థానికంగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ఆ పార్టీ నేతలను అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఎస్‌ఐ కె.సుధాకర్ నేతృత్వంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

రూరల్ మండలంలో కనిపించని బంద్ ప్రభావం

విజయవాడరూరల్: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా టీడీపీ రాష్ట్ర బంద్‌కు పిలుపు నిచ్చిన నేపథ్యంలో సోమవారం మండలంలోని తహసీల్దారు కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార దుకాణాలు యథావిధిగా పనిచేశాయి.

హనుమాన్‌జంక్షన్‌లో కానరాని ప్రభావం

హనుమాన్‌జంక్షన్ రూరల్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చినప్పటికీ హనుమాన్‌జంక్షన్‌లో ఆ ప్రభావం ఎక్కడా కనిపించలేదు. ఆర్టీసీ బస్సులు, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థలు, బ్యాంకులు, పాఠశాలలు సోమవారం యథావిధిగా పనిచేశాయి. టీడీపీ నాయకులు దుకాణాలను మూయించటం, జంక్షన్ ప్రధాన కూడలి, ఆర్టీసీ బస్టాండ్ వద్ద అందోళనలు చేపట్టేందుకు యత్నించగా ఎస్‌ఐ ఏడీఎల్ జనార్ధన్ వారిని



తిరుగుతున్న ఆర్టీసీ బస్సులు



తెరచివున్న దుకాణాలు



గన్నవరంలో వ్యాపారలాదేవీలు

అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

గన్నవరంలో ప్రభావం చూపని బంద్

గన్నవరం: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణం కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ టీడీపీ సోమవారం చేపట్టిన బంద్ గన్నవరం ప్రాంతంలో పెద్దగా ప్రభావం చూపించలేదు. ఉదయం నుంచి పట్టణంలో వ్యాపార దుకాణాలు, హోటళ్లు, కార్యాలయాలు, బ్యాంక్‌లు, పాఠశాలలు యథావిధిగా పనిచేశాయి. ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు.

గ్రంథాలయాల్లో అందుబాటులో పోటీ పరీక్షల పుస్తకాలు

గన్నవరం: పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచుతున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ టి.జమలపూర్ణమ్మ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని ప్రథమశ్రేణి గ్రంథాలయాన్ని సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గుడివాడకు చెందిన దాత రామాంజనేయులు అందజేసిన రూ.5 వేల విలువైన పోటీ పరీక్షల పుస్తకాలను, రీడింగ్ ప్యాడ్లను గ్రంథాలయానికి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ త్వరలో జరగనున్న పోలీస్, మెయిన్స్, గ్రూపు-2 పరీక్షలను దృష్టిలో పెట్టుకుని అన్ని రకాల బుక్స్‌తో పాటు అభ్యర్థులు చదువుకునేందుకు తగిన సదుపాయాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం సెలవు రోజుల్లో కూడా ఒకపూట గ్రంథాలయాలను తెరవాలని సిబ్బందికి సూచించారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో రూ.1.50 కోట్లతో గ్రంథాలయాల మరమ్మతు



గ్రంథాలయానికి పుస్తకాలు అందజేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ జమలపూర్ణమ్మ

లకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. పెనమలూరులో రూ.26 లక్షలతో గ్రంథాలయ భవనం నిర్మించడంతో పాటు వణుకూరులో రూ.16 లక్షలతో నూతన భవన నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. అన్ని గ్రంథాలయాల్లో కంప్యూటర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ఠాగూర్ గ్రంథాలయం కార్యదర్శి రమాదేవి, స్థానిక గ్రంథాలయం ఇన్‌చార్జ్ డి.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఐలు రూ.లక్ష విరాళం



గన్నవరం: స్థానిక పాత గన్నవరంలోని శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయ అభివృద్ధికి అమెరికాకు చెందిన ప్రవాసాంధ్రులు గొట్టిముక్కల భానుదేవువర్మ, సుష్మాచౌదరి రూ.లక్ష విరాళం ఇచ్చారు. శ్రావణమాసం సందర్భంగా సోమవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్‌కు విరాళం చెక్కును పాతూరి వెంకట దుర్గారాణి అందజేశారు. ఆలయ కమిటీకి చెందిన జాస్తి ఫణిశేఖర్, కాసన్నేని నాని, పొట్ల శివలీల, గుండపనేని శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

భక్తవత్సలుడు శ్రీ మహావిష్ణువు

విజయవాడ కల్చరల్: భక్తవత్సలుడు శ్రీ మహావిష్ణువు అని యతిరాజుల భాగవతార్ అన్నారు. హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు 159 జయంతి సందర్భంగా శిష్యప్రశిష్యులు సత్యనారాయణపురంలోని సీతారామా కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న హరికథా ఉత్సవాలు మూడవ రోజుకు చేరుకున్నాయి. సోమవారం జరిగిన కార్యక్రమంలో విశాఖపట్నానికి చెందిన పి.యతి రాజు పోతన భాగవతంలోని ధ్రువ చరిత్రను గానం చేశారు. ఆయన మాట్లాడుతూ ధ్రువుని తపస్సుకు మెచ్చిన విష్ణుమూర్తి బాల ధ్రువునకు వరమిచ్చి ప్రజలకు మెచ్చేలా రాజ్య పాలన చేసి చివరి సమయంలో ఆకాశంలో ధ్రువుడు నక్షత్రంగా విశ్వమున్నంత సేపు ఉండాలని ఆశీర్వదించినట్లు తెలిపారు. జగిత్యాలకు చెందిన వి.నాగమణి శివలీలను, సప్తా భారతి పాదుకా పట్టాభిషేకం, జనగాంకు చెందిన షణ్ముఖ



యతిరాజారావును సత్కరిస్తున్న వెంకట కృష్ణయ్య, బుర్రా పద్మనాభశాస్త్రి తదితరులు

భాగవతారిణి మహిసాసురమర్దని కథను శ్రావ్యంగా వినిపించారు. పాలపర్తి నాగేశ్వరరావు, పాణ్యం దక్షిణా మూర్తి, ఎం. నగధరరావు, టి.నాగేశ్వరరావు, కాపవరపు సుబ్బారావు వాద్యసహకారం అందించారు. హరికథా భాగవతులను యనమండ్ర కృష్ణయ్య, బుర్రా పద్మనాభశర్మ, సత్కరించారు.

మండల స్థాయి ఆటలపోటీల వేదిక వీరవల్లికి మార్పు

హనుమాన్‌జంక్షన్‌రూరల్: ఈ నెల 13వ తేదీ నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మండల స్థాయి క్రీడాపోటీల వేదికను వీరవల్లి జెడ్పీ హైస్కూల్‌కు మార్పు చేసినట్లు మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పామర్తి వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు.ఈనెల 13వ తేదీన అండర్-14, అండర్-17 బాలుర విభాగంలో, 14వ తేదీన అండర్-14, అండర్-17 బాలికల విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, త్రోబాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, యోగా, అథ్లెటిక్స్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పామర్తి వెంకటేశ్వరరావు ఫోన్ నంబర్ 9491735353ను సంప్రదించవచ్చని సూచించారు. విశ్రాంత వ్యాయామోపాధ్యాయుడు అక్కినేని రాఘవేంద్రరావు, ఫిజికల్ డైరెక్టర్లు బీఎస్ రామచంద్రుడు, జి. సుబ్బారావు, విస్లావతు లక్ష్మణరావు, వీరవల్లి జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పి.నిర్మల పాల్గొన్నారు.

నేటి నుంచి ఎస్‌ఎఫ్‌ఓఐ సెలక్షన్స్

పటమట(విజయవాడతూర్పు): స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌ఎఫ్‌ఓఐ)ఆధ్వర్యాన పటమటలోని కోనేరు బసవయ్య జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల్లో రెండు రోజుల పాటు పాఠశాల విద్యార్థులకు ఆయా క్రీడలకు నియోజవర్గ టీముల ఎంపిక చేస్తున్నట్లు నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ తూర్పు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఎం. రాజకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రేమ్‌సాగర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళ, బుధవారాల్లో పోటీలు జరుగుతాయని, ఇందులో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, బాల్ బ్యాడ్మింటన్, యోగా, అథ్లెటిక్స్ అంశాల్లో ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. అండర్ 14 బాలికలకు, అండర్ 17 బాల, బాలికలను ఎంపిక చేయనున్నామని తెలిపారు. దీనిలో పాల్గొనే విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధ్రువీకరించిన వయసు ధ్రువీకరణ పత్రాన్ని తీసుకురావాలని, సీబీఎస్‌ఈ విద్యార్థులకు ప్రవేశం లేదని తెలిపారు. మధ్యాహ్న పథకంలో భోజనం చేసే విద్యార్థులకు వివరాలను సంబంధిత ప్రొఫార్మాలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ధ్రువీకరణ తీసుకురావాలని, ఎంపిక పోటీలు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయని వివరించారు.

హెవీ విద్యుత్ లైన్‌కు మరమ్మతులు



కంకిపాడు: గంగూరు-ఈడుపుగల్లు నడుమ 33 కేవీ హెవీ విద్యుత్ లైన్ సోమవారం తెల్లవారుజామున మరమ్మతులకు గురైంది. విద్యుత్ లైన్ తెగటంతో పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో విషయం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ లైన్‌కు మరమ్మతులు చేపట్టారు. మరమ్మతులు పూర్తి చేయటంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగింది. పనులను విద్యుత్ శాఖ ఏఈ టి.అశోక్ కుమార్ పర్యవేక్షించారు.

స్కూటీ దహనం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



గన్నవరం: పార్కింగ్ చేసిన స్కూటీని గుర్తుతెలియని వ్యక్తులు తగులబెట్టిన సంఘటన స్థానిక సీఎస్‌ఐ టౌన్ చర్చి సమీపంలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం...సీఎస్‌ఐ చర్చి పక్కన కనపర్తి వాసు నివాసం ఉంటున్నారు. ఆదివారం రాత్రి ఇంటి భవనం కింద ఉన్న దుకాణం ఎదుట తన స్కూటీని పార్కింగ్ చేశాడు. సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు సదరు వాహనానికి నిప్పు పెట్టి తగులపెట్టారు. ఈ ఘటనలో స్కూటీ పూర్తిగా దగ్ధమైనట్లు వాసు తెలిపారు. బాధితుడు స్థానిక పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

జాతీయ స్థాయి పద్యనాటక పోటీ విజేతలు వీరే..

విజయవాడ కల్చరల్: శ్రీదేవి కళానాట్యమండలి, గుమ్మడి జయరాజ్ కళాపీఠం, సాయి హృదయ నాట్యమండలి ఆధ్వర్యాన గాంధీనగర్‌లోని కొత్తా పూర్ణానందం కళావేదికపై ఈ నెల 9, 10 తేదీల్లో జరిగిన సత్యహరిశ్చంద్ర నాటక పద్యగాన పోటీల విజేతలను నిర్వాహక సంఘ సభ్యులు గుమ్మడి జయరాజ్, అవినాష్ గుమ్మడి, అరుగు త్రినాథనాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరుకు చెందిన తేళ్ల రామారావు ప్రథమ బహుమతి, ఎన్టీఆర్ జిల్లాలోని చందర్లపాడుకు చెందిన కస్తాలదుర్గారావుకు ద్వితీయ, పల్నాడు జిల్లా అచ్చంపేటకు చెందిన నీలం దుర్గారావు తృతీయ బహుమతి పొందారు. దొడ్డా మిషక్‌రాజు(కృష్ణా), కె.ఇబ్రాల్(బాపట్ల), ముత్యాల నాగేశ్వరరావు (కృష్ణా), మరియదాసు(గుంటూరు), వి.వి.శివారెడ్డి(గుంటూరు)కి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. వి.నారాయణ (మహబూబ్‌నగర్), పాణ్యం దత్తాశర్మ(హైదరాబాద్)కు ప్రత్యేక బహుమతులను ప్రకటించి నగదు బహుమతిని అందజేశారు. న్యాయనిర్ణేతలుగా వేమూరి నాగేశ్వరశర్మ, సుబ్బరాజు, పుష్పాల ఆంజనేయులు, నిమ్మగడ్డ ఏసుపాదం వ్యవహరించినట్లు తెలిపారు.

టిడ్కో గృహాల లబ్ధిదారులకు తీపి కబురు

పెనమలూరు: టిడ్కో గృహాల లబ్ధిదారులకు త్వరలో గృహాలు పూర్తి చేసే విధంగా ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అడుగులు వేశారు. ఉయ్యూరులో చాలా కాలంగా అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాల నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి సోమవారం విజయవాడలో ఉన్న ఎల్ అండ్ టీ సంస్థ సీఎఫ్‌వో గాదె రామకృష్ణను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ తాను ఉయ్యూరులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో టిడ్కో గృహాల నిర్మాణం పూర్తి చేయాలని ప్రజలు కోరారన్నారు. లబ్ధిదారుల సొంతింటి కల నెరవేర్చాల్సిన బాధ్యత తమ పై ఉందని సీఫ్‌వో దృష్టికి తీసుకొచ్చారు. పేదలు అద్దె ఇళ్లల్లో ఉండటంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలి



ఎల్ అండ్ టీ సంస్థ సీఎఫ్‌వో రామకృష్ణతో ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

పారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సంబంధించిన ప్రాజెక్టును మానవతాదృక్పథంతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. కాగా టిడ్కో గృహాల నిర్మాణం త్వరలో పూర్తి చేస్తామని ఎల్‌ఎండ్‌టీ సంస్థ అధికారులు హామీ ఇచ్చారు.

నిరంతరం మెరుగైన విద్యుత్ సరఫరా

కంకిపాడు: నిరంతర విద్యుత్ సరఫరాతో ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని కోలవెన్ను గ్రామంలో 24 గంటల విద్యుత్ సరఫరా పంపిణీని సోమవారం ఆయన ప్రారంభించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు పీఏసీఎస్ స్థలాన్ని లీజుకు అప్పగించామన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. విద్యుత్ శాఖ ఏడీ ఎం.పూర్ణచంద్రరావు మాట్లాడుతూ కోలవెన్ను సబ్‌స్టేషన్ గతంలో నెప్పల్లి రూరల్ ఫీడర్ కింద ఉండేదని, 24 గంటల పారిశ్రామిక విద్యుత్ సరఫరాకు రూ.6 లక్షలతో గుడివాడ రోడ్ ఫీడర్‌లో అనుసంధానం చేయటం జరిగిందన్నారు. దీని ద్వారా కోలవెన్ను పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అం



ఫీడర్‌ను ప్రారంభిస్తున్న కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్

దుబాటులోకి రానున్నాయని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సీహెచ్ సురేష్‌కుమార్, నగర కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ టొక్కం సతీష్‌కుమార్, కంచర్ల శేషగిరి, కంచర్ల వెంకటరావు, రాం-లక్ష్మణ్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

కంకిపాడులో కుండపోత వర్షం



జలమయంగా మారిన పునాదిపాడు-గన్నవరం రోడ్డు



నున్నలో రోడ్డుపై నిలిచిన వర్షంనీరు

కంకిపాడు: ఉపరితల ఆవర్తన ప్రభావంతో కంకిపాడులో సోమవారం తెల్లవారుజామున కుండపోత వర్షం కురిసింది. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఎడతెరిపి లేకుండా నాలుగు గంటల పాటు భారీగా కురిసిన వర్షానికి రహదారులు జలమయంగా మారాయి. పునాదిపాడు ఫ్లైఓవర్ వద్ద పునాదిపాడు-గన్నవరం రహదారి మార్గం చెరువును తలపించింది. గోసాల సెంటరు, బస్టాండు ప్రాంగణాల్లో భారీగా వర్షపు నీరు నిలిచిపోయి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. వర్షానికి పల్లపు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవటంతో ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు.

వర్షం నీటితో రాకపోకలకు ఇబ్బంది

నున్న(విజయవాడరూరల్): రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నున్న గ్రామంలో ఆర్అండ్‌బీ రోడ్డుపై వర్షం నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. పొలాల్లో వర్షం నీరు రోడ్డు పైకి రావడం, అక్కడే నిలబడి ఉండటంతో ద్విచక్ర వాహనాల రాకపోకలు వేరే మార్గంలో వెళ్లాయి. బస్సులు, లారీలు, ట్రక్‌లు ఆ నీటిలోనే రాకపోకలు సాగించాయి. ఎప్పుడు వర్షం వచ్చినా ఇదే పరిస్థితి ఉత్పన్నమవుతోందని, సంబంధిత అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.